జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఖమ్మం
గురువారం | 17 | ఏప్రిల్, 2025 | పేజీలు 6

## డివిజన్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య

6 లో



# వడగండ్ల వాన.. రైతన్న ఆందోళన..

### ఆరబోసిన పంటలు తడవడంతో అన్నదాత ఆక్రందన

నేలకొండపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రాన్ని అకాల వర్షాలు ముదురగా వెంటాడుతున్నాయి. వడగళ్ల వాన రైతుల భవిష్యత్తును నాశనం చేసింది. శ్రమించిన వ్యవసాయ కృషికి నష్టమే దక్కింది. కల్లాల్లో ఆరబోసిన మిరప, ధాన్య రాశులు తడిసిపోయాయి. తోటలలో మామిడికాయలు నేలచూశాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, నిబంధనలు, అధికారుల నిర్లక్ష్యంతో అది అందుకుందో లేదో అన్న

-మిగతా 3లో



## భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
- భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



వివరాలు 3లో

## ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్‌పై ఈడి చార్జ్ షీట్ చేసినందుకు నిరసన

4 లో



## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చూడాలి
- రఘునాధపాలెం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి,
- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాధపాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ

- మిగతా 6లో

## గాలివానకులకు విరిగిన చెట్లను తొలగించుట



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ డివిజన్లో గాలి వాన కారణంగా రోడ్డుపై చెట్లు ఒరిగి ప్రమాదకర స్థితిలో ఉన్నందున డి ఆర్ పి(Disaster Response Force) సిబ్బంది తక్షణమే స్పందించి. వారు ఘటన స్థలానికి చేరుకుని ఒరిగిన ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించి రోడ్డు మీద వచ్చి పోయేవారికి ఇబ్బంది లేకుండా క్లియర్ చేశారు. అంతేకాక, నగరంలోని డివిజన్లలో రాత్రి గాలి వానకి కొమ్మలు విరిగి ప్రమాదకరంగా వేలాడుతున్న వాటిని కూడా డిఆర్పి సిబ్బంది తొలగించి రహదారులను క్లియర్ చేశారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధిద, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన ఏఎస్సై యండీ. సౌకత్ అలీ కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎ ఓ చంద్రకళ పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం

**తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్) :** మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బుధవారం ఐసిడియస్ ఆధ్వర్యంలో "మాఇంటి మణిదీపం" కార్యక్రమంలో భాగంగా ఆడపిల్ల కు జన్మనిచ్చిన గోనా దీప్తి ని అధికారులు స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బేటీ బచావో బేటీ పడావో ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతేక అధికారి జి శివప్రసాద్,ఎంపిడిఓ ఎ సురేష్ బాబు,ఎసిడిపిఓ జి నవ్యశ్రీ, సూపర్వైజర్ కె సత్యవతి, ఎఎన్ఎం విజయలక్ష్మి, రాంబాయి,గ్రామపంచాయితీ సెక్రెటరీ ఎన్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు నాగరత్నం,వెంకటనర్సమ్మ, నాగమల్లీశ్వరి,నాగేంద్ర, ఆశాకార్యకర్తలు రాణి,రమణ పాల్గున్నారు.



# క్రైస్తవ పాస్టర్లపై దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి

### టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సుదర్శనం





**తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రస్తుతం సమాజంలో క్రైస్తవ పాస్టర్లపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరు మానవత దృకృథంతో ఖండించాలని క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం డేవిడ్ సుదర్శనం అన్నారు. బుధవారం కల్లూరు మండల టిసిసి కమిటీ సమావేశం మండల అధ్యక్షులు వేణు బాబు ఆధ్వర్యంలో చంద్రుపట్ల గ్రామంలో రాష్ట్ర కన్వీనర్ ఎం నిరీక్షణ రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు సుదర్శన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం ఉంటుందని అన్నారు. ఒకరి స్వేచ్ఛను వేరే వారు హరించే అధికారం ఎవరికి లేదన్నారు. క్రైస్తవులందరూ కలిసికట్టుగా ఉండి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశాలు కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కర్ణమ్మ, పెనుబల్లి మండల అధ్యక్షులు డేవిడ్ పాల్, కల్లూరు మండల అధ్యక్షులు వేణుబాబు, కల్లూరు మండలం ఫైర్ సెల్ అధ్యక్షులు జాషువా రెడ్డి, తదితర సేవకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి :** అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి సూచించారు. మండలం లోని తిరుమలాపురం అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమం ను నిర్వహించారు. గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రసన్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ను తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన వంటలను తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య, సూపర్వైజర్ పి.నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు. ఆశా కార్యకర్తలు. తల్లులు తదితరులు పాల్గొన్నారుమా ఇంటి మణిదీపం కార్యక్రమం.. తిరుమలాపురం గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమం ను నిర్వహించారు. ఆడబిడ్డ పుట్టిన ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను సన్మానించారు. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఎంపీడీఓ యం.యర్రయ్య, సూపర్వైజర్ పి.నాగమణి, విజయకుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆశా, తల్లులు తదితరులు పాల్గొన్నారు..

# 6.80 లక్షల వార్షిక వేతనంతో మిస్టు విద్యార్థి పూజా శుభమణి



**సత్తుపల్లి, ఏప్రియల్ 16 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సిఎస్సి బ్రాంచ్ నుండి ఫైనల్ ఇయర్ చదువుతున్న మోరంపూడి పూజా శు భమణి 6.80 లక్షల వార్షిక వేతనంతో జావా డెవలపర్ గా సెలెక్ట్ అయిందని,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ లో సాధించిన ఆమె మాట్లాడుతూ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన తరగది బోధనతో పాట, ప్రిన్సిపల్ ప్రత్యేక చొరవ ప్లేస్మెంట్ సాధించడానికి కావలసిన నైపుణ్యంతో కూడిన సాఫ్ట్ స్కిల్స్ నేర్పించడం ద్వారా నాకు ఈ అవకాశం సాధ్యమైందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్లేస్మెంట్ సాధించిన ఆమెను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏ బి శ్రీనివాస్, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్,ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రాఘవ రాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో డ్వాక్రా మహిళలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుకు మంచి గిట్టుబాటు ధరతో వడ్లను కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం చూసుకొని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారి హసీనా, రోజా గ్రూప్ డ్వాక్రా సభ్యులు నాగమణి, రేణుక, దొడ్డ సత్యం, గొడ్ల ఇస్సాక్, తాళ్ల ఆగస్టీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోలి ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటల కు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలోలి ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వేసవిలో విద్యుత్ వినియోగం తగ్గింది

### విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం సరఫరా విద్యుత్ సంస్థ ఎస్.ఈ. శ్రీనివాసచారీ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** జిల్లాలో వేసవిలో ప్రస్తుతం విద్యుత్ వినియోగం తగ్గిందని విద్యుత్ సంస్థ ఎస్.ఈ. శ్రీనివాసచారీ అన్నారు. నేలకొండపల్లి మండలం లోని కొంగర, ముజ్జుగూడెం, ఆచార్లగూడెం ఫీడర్ లలో కొత్త బ్రేకర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లాలో వ్యవసాయ కనెక్షన్లు విద్యుత్ వాడకం తగ్గటంతో జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగం తగ్గిందని అన్నారు. వేసవి లో ఎలాంటి అంతరాయలు లేకుండా నిరంతరం సరఫరా చేసేందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఢిమాండ్ తగ్గట్టుగానే సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వానలు, ఈదురుగాలులు వలన స్థంబాలు పడిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు, సిబ్బంది అప్రమతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ డీఈఈ చింతమళ్ల నాగేశ్వరరావు, ప్రొటెక్షన్ ఏడీ వై.రమేష్కుమార్, కూసుమంచి ఏడీఏ కోక్యానాయక్, నేలకొండపల్లి ఏఈ కె.రామారావు పాల్గొన్నారు.



## మండలంలో పలు గ్రామాలలో రాయల పర్యటన

**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం పర్యటించారు. మండల కేంద్రంలో బుధవారం మృతిచెందిన పి.అనురాధ మృతదే హంను సందర్శించి నివాళులు అర్పిం చారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆమె కుమారులు జర్నలిస్టులు పీ.వీ.నాగిరెడ్డి, శ్రీనివాస్ది లను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజినీ, కడియాల నరేష్, చిదుముల జాన్రెడ్డి, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారా యణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, కమదన ప్రవీణ్, జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, ఎస్.నరసింహారావు, ఆడెపు ఉపేందర్, సీపీఎం నాయకులు ఏటుకూరి రామారావు. అనంతరం పైనంపల్లి, సింగారెడ్డి పాలెం తదితర గ్రామాలలో పర్యటించారు. పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## వడగళ్ల వాన..!

(మొదటి పేజీ తరువాయి..)

అనుమానంలో రైతులు ఉన్నారు. విపత్తు మానని వర్షాలు ఇంకా ముంచుకొచ్చే సూచనలు వాతావరణ శాఖ ఇస్తుండటంతో, రైతులపై ఆందోళనమయం అలుముకుంది.

**ప్రకృతి ప్రతాపం – రైతులు కంటతడి..**

గత రెండు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన మండలంలో పంటలను సమూలంగా దెబ్బతీసింది. మండలాల్లో వరి, మొక్కజొన్న, మిరప పంటలు తడవడంతో రైతులు విరిగి పోయారు. కల్లాల్లో ఆరబోసిన పంటలు తడవడం వల్ల పంట నాణ్యత తగ్గి, మార్కెట్ ధర భారీగా పడిపోవడాన్ని రైతులు భయపడుతున్నారు. మామిడి తోటలపై వడగళ్ల వాన దాడిచేసింది. పూవుల వాయిదా దగ్గరగా ఉండగానే కాయలు నేలరాలిపోవడంతో ఈ సీజన్ ఆశలన్నీ చిగురకోసే లోపే తుడిచిపోయినట్లయ్యాయి. వడగళ్ల తాకిడికి మండలంలో కొన్ని తోటలు పూర్తిగా ధ్వంసమైనా, నిబంధనల ప్రకారం “తోట పూర్తిగా నేలకొరగాలి” అనే షరతు వల్ల రైతులు పరిహారం దక్కదన్న భయంతో ఉన్నారు. సర్వేలు జరుగుతున్నా .. రైతులలో నిరీక్షణతో పాటు అనిశ్చితి నిబంధనల కూచుటలో రైతుల ఆశలు తారుమారు. పంటల నష్టం 33 శాతానికి మించితే మాత్రమే పరిహారం వర్తించాలన్న నిబంధనల వల్ల, పలు ప్రాంతాల్లో నష్టం జరిగినా రైతులు అర్హత కోల్పోతున్నారు. ముఖ్యంగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిరప పంటలు తడవడం వలన నష్టం అయినా, ప్రభుత్వ పరిహార పరిధిలోకి రావడంలేదు. మామిడి, వంటి తోటలపై కూడా పరిమిత పరిహారమే ఉంటుందన్న నిజం రైతులను ఆవేదనలో ముంచుతోంది.

**వానల ముప్పుతో కోతలు వాయిదా..**

వాతావరణ శాఖ ఈ నెలాఖరు వరకు వర్షాలు పడతాయని హెచ్చరించడంతో, రైతులు కోతలను వాయిదా వేస్తున్నారు. ఇదే సమయంలో కల్లాల్లో నిల్వ చేసిన పంటలు తడిసిపోవడం వల్ల తక్కువ ధరలకు అమ్మకానికి మంజూరవ్వడం వంటి ఆందోళనలు రైతుల్లో నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పరిహార ప్రకటన శీఘ్రంగా రావాలని, అన్ని నష్టాలను గుర్తించి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నేషనల్ టాలెంట్ టెస్టు లో మొదటి స్థానంలో భూక్యా భువనిక

**బోనకల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** బోనకల్లు మండలం బోనకల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య జాలు మనవరాలు (భూక్యా సైదులు, కృష్ణవేణి ల కుమార్తె)భూక్యా భువనిక హైదరాబాద్ నగరంలోని అగ్రగాని విద్యాసంస్థల్లో ఒకటైన శ్రీ చైతన్య స్కూల్లో 3వ తరగతి చదువుతున్నది. ఐ.ఎన్.టి.ఎస్.ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) నిర్వహించిన లెవెల్ 2 ఎగ్జామ్ లో భూక్యా భువనిక మొదటి బహుమతిగా ట్యాబ్ ను గెలుచుకోవడం జరిగింది. ఐ.ఎన్.టి.ఎస్.ఓ అనేది పాఠశాల పిల్లలలో విద్యా పోటీని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడానికి సహాయపడే ఒక విద్యా సంస్థ. ఈ టాలెంట్ టెస్టు లో విద్యార్థుల యొక్క ఇంగ్లీష్, గణితం, సైన్స్ మరియు సాధారణ అవగాహనలో వారి నైపుణ్యాలను అంచనా వేస్తుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సునీల మాట్లాడుతూ విద్యార్థులు ఎన్నో ఉత్తమమైన ఫలితాలు సాధించాలని కోరారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ లో ఉత్తమ ప్రతిమను కనబరిచిన భూక్యా భువనికను ప్రిన్సిపాల్ సునీల తో పాటు ఏ.జి.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ, అకాడమిక్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డీన్ సైదులు, ఐపీఎల్ ఇన్చార్జి కిరణ్, ఐకాన్ ఇంచార్జ్ దుర్గారావు, సి బ్యాచ్ ఇంచార్జీ సంతోష్, వైస్ ప్రిన్సిపల్ కాంతి, ఐఎన్ టి ఎస్ ఓ ఇంచార్జెస్ నరేష్ మరియు త్రివేణి విద్యార్థులు ఉపాధ్యాయు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్‌పై ఈడి చార్జ్ షీట్ చేసినందుకు నిరసన



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏఐసీసీ ఆదేశాల మేరకు పిసిసి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఈడి చార్జిషీటు దాఖలుకు నిరసనగా మరియు బీజేపీ ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాన్ని ఖమ్మం జీఎస్టీ ఆఫీస్ ఎదుట నిరసన తెలిపినారు. ఎల్ ఓ పి రాహుల్ గాంధీ పై సోనియా గాంధీ పై వీడే ఇన్కమ్ టాక్స్ కేసులో బనాయించి కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీపై ఏఐసిసి ఆదేశాల మేరకు పిసిసి పిలుపుమేరకుబుధవారం దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించచడంజరుగుతున్నది దాంట్లో భాగంగానే బుధవారం ఖమ్మం నగరంలోని జీఎస్టీ ఆఫీస్ ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించచడం జరిగింది జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ఈ దేశంలో బీజేపీ నిరంకుశ పాలన మోడీ, షా ల అరాచకత్వం ప్రతిపక్ష పార్టీని నేరుగా ఎదుర్కోలేక మా అగ్ర నాయకుడైన రాహుల్ గాంధీ పై, సోనియా గాంధీ గారిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మీ జేబులో ఉన్నటువంటి రాజ్యాంగ సంస్థలను వాడుకొని ఈడి ఇన్కమ్ టాక్స్ లాంటివి మీ ఇంట్లో పని మనుషుల్లాగా ఉసిగొలిపి రాహుల్ గాంధీ పై సోనియా గాంధీ పై కేసులు బనాయించి దెబ్బతీసే విధంగా మీ వ్యవహార శైలి ఉందని ఇలాంటి సిగ్గుమాలిన రాజకీయాలకు తెర తీసే ఈ బీజేపీ ప్రభుత్వాన్ని అతి త్వరలోనే భూస్థాపితం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము.. అదే విధంగా బీజేపీ ప్రభుత్వం మోడీ షాలు కలిసి ఈ దేశంలోని రాహుల్ గాంధీని గాంధీ కుటుంబాన్ని అభాసపాలు చేయాలని బ్లాక్ మెయిల్ చేస్తూ ఇట్లాంటి కుటిర రాజకీయాలకు తెర తీసి ఎలక్షన్స్ వచ్చినప్పుడు గాంధీ కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేసి ఎలక్షన్లో లబ్ధి పొందాలని చూస్తున్న బిజెపికి కచ్చితంగా గుణపాఠం చెప్పే రోజు వస్తుంది గతంలోనే ఈ కేసులోని సుబ్రహ్మణ్యస్వామి అనే అతను ఆరోపణలు చేసి కేసు వేయడం జరిగింది ఆ కేసులో అన్ని విచారణలు జరిపి ఈ కేసులో ఎటువంటి తప్పుడు లేదని ఆనాడు కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. కానీ బుధవారం మళ్లీ అదే కేసుని బీహార్ ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ పై గాంధీ కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారు లబ్ధి పొందాలని చూస్తున్నారు వారి కచ్చితంగా తగిన గుణపాఠం చెప్తామని తెలియజేస్తున్నాము... బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీ గారి కుటుంబ ఆస్తులను దత్తు చేయాలనే ఒక ఆలోచనతో వీళ్ళని ఇరుకున పెట్టాలి వీళ్ళు రాజకీయాలు ప్రజలకు సేవ చేయకూడదనే ఒక బలమైన దృఢ సంకల్పాన్ని పట్టుకొని ముందుకు పోతున్నారు ఇవన్నీ తిప్పి కొట్టడానికి బీహార్ లో ఖచ్చితంగా బిజెపికి బుద్ధి చెప్తామని తెలియజేస్తున్నాము.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఈనాడు దేశంలోని రాహుల్ గాంధీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలని ఇట్లాంటి ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని ఇట్లాంటి ఆరోపణలు ఎన్ని చేసినా కాంగ్రెస్ పార్టీని మీరు ఏమీ చేయలేరని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజల కోసం పనిచేస్తుందని మీరు మాత్రం అనిల్ అంబానీ ముకేశ్ అంబానీ లాంటి కొంతమంది వ్యాపార వ్యక్తుల కోసం మీ రాజకీయ వ్యవస్థ నడుస్తుంది వీటన్నిటికీ తగిర బుద్ధి చెప్పే రోజు వస్తుంది రాహుల్ గాంధీని కానీ కాంగ్రెస్ పార్టీని గాని మీరేమీ చేయలేరని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాం ఇలాంటి కేసులకు భయపడం ఈ కేసులో ఆల్రెడీ కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ గారికి వారి కుటుంబానికి గతంలోనే కోర్టులు క్లియరెన్స్ ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ గారిపై ఎలాంటి ఆరోపణలు చేసి మీరు కాలం ఎల్లబుచ్చుకోవాలని చూస్తున్నారు కచ్చితంగా మీకు బీహార్ ప్రజలు దేశ ప్రజలు బుద్ధి చెప్తారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాము.

**నగర మేయర్ పునుగొల్ల నీరజ మాట్లాడుతూ..**

బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీ పై చేసిన ఆరోపణలు కచ్చితంగా ప్రజలు గమనిస్తారు మీరు రాజ్యాంగ వ్యతిరేక శక్తులు కానీ మేము రాజ్యాంగ పరిరక్షణ శక్తులమని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాం ఇలాంటి కేసులకు కాంగ్రెస్ పార్టీ గానీ రాహుల్ గాంధీ కుటుంబం గానీ కాంగ్రెస్ శ్రేణులు గాని భయపడరని మిమ్మల్ని కచ్చితంగా ఎదుర్కోవడానికి మేము ఎప్పుడు సిద్ధంగానే ఉంటాం మీరు దొంగ దారిలో మమ్ములను దెబ్బతీయాలని చూసిన ఏమాత్రం కూడా వెనకంజు వేయమని తెలియజేస్తున్నాం ఈ ఆరోపణలు మాకేమి కొత్త కాదు మీరు లబ్ధి పొందాలని చూస్తున్నారు మీకు సరైన గుణపాఠం చెప్తామని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు,నగర కార్పొరేటర్లు మిక్కిలినేని మంజులనరేందర్, పైడిపల్లి కవితసత్యనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్,కొప్పెర సరిత ఉపేందర్, మండడపు లక్ష్మీ మనోహర్, గజ్జల లక్ష్మీ వెంకన్న, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, ముస్తఫా రఫీదా బేగం,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల్లి వెంకన్న, షేక్ రషీద్, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘు అద్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నగర కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్ కుమార్, బొమ్మ ఉదయ్, సంపటం నరసింహరావు, షేక్ రజీ, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్,మహమూద్,వాసిం భాయ్, కాసిన్ని శ్రీనివాస్, జెర్రిపోతుల అంజనీకుమార్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, బోడా శ్రావణ్, కలిమెల భద్రం,పాల్వంచ కృష్ణ, విప్లవ కుమార్ పటేల్, హారిక నాయుడు,కొత్తపల్లి పుష్ప, ఉరుకొండ చంద్రిక, భవాని ప్రతిభారెడ్డి, జ్యోతి, రమాదేవి, సమీరా తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తీవ్ర విషాదం ఒక్కరోజుతేడాతో మృత్యువాత పడిన దంపతులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి :** భర్తను కోల్పోయిన భార్య, విషాదాన్ని తాళలేక ఒక్కరోజు తేడాతో తనువు చాలించిన విషాద సంఘటన తిరుమలయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం దిండు ఉపేందర్, పద్మ దంపతులకు 25 ఏళ్లకిందట వివాహమయింది. ముగ్గురు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 14 వ తేదీన ఉపేందర్ గుండెపోటుతో ఆకస్మికంగా దుర్మరణంపాలయ్యాడు. గుండెలవిసేలా ఏడ్చిన పద్మ ఒకరోజు గడిచిన తర్వాత ఉదయం భర్త ఇష్టంగా తినే ఆహారం వండి, వడ్డించి జీవి పోయిన దగ్గర దండంపెట్టి ఉన్నఫలంగా కుప్పకూలి పోయింది. బంధువులు హటాహుటిన తిరుమలయపాలెం లోని ప్రాథమిక హాస్పిటల్‌కు తీసుకువచ్చేసరికే ఆమె ప్రాణం అనంతవయువుల్లో కలిసి పోయింది. తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలు రోదిస్తున్న తీరు వర్ణనాతీతం. చూస్తూ చూస్తుండగానే ఇద్దరిని కోల్పోవడం విచారకరమని గ్రామస్తులు వారితో తమ అనుబందాన్ని తలపోసుకుంటున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో బందువులు, గ్రామస్థులు శోకసముద్రంలో మునిగిపోయారు.





## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు

### కూసుమంచి మండల కేంద్రంలో ప్రమాదం



**కూసుమంచి, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి) :** ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదం లో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన కూసుమంచి మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద పోచారం గ్రామానికి చెందిన ఇందుర్తి శ్రీనివాస్ రెడ్డి అతని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇందుర్తి శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా, జీళ్ల చెరువు గ్రామానికి చెందిన బాలుడికి స్వల్ప గాయాలుకాగా గుర్తించిన స్థానికులు కూసుమంచి లోని వజ్ర హాస్పటల్లో చికిత్స నిమిత్తం తరలించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**కూసుమంచి, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని మల్లేపల్లి, జజ్జులరావుపేట , నాయకన్ గూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రాత్రి కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో అక్కడక్కడ ధాన్యం తడవడం గమనించడం జరిగిందనీ అటువంటిచోట రైతులు వెంటనే పలుచగా ఆరబోసుకొని, తడిచిన ధాన్యం మీద లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని తడిచిన ధాన్యం పైన పలుచగా చల్లినట్లయితే ధాన్యాన్ని మొలకెత్తకుండా నివారించవచ్చు అని సూచించారు.



## సోనియాగాంధీ రాహుల్ గాంధీ పై ఈ డి చార్జిషీట్ దాఖలు చేయడాన్ని ఖండిస్తున్నా

### కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ వీరు నాయక్



**కూసుమంచి, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి) :** బిజెపికి కాంగ్రెస్ అంటే భయం పట్టుకుందని దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను బిజెపి జీర్ణించుకోలేకనే సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై దర్యాప్తు సంస్థలతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని కూసుమంచి మండల నాయకులు వీరు నాయక్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై ఈ డి చార్జిషీట్ దాఖలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మనీ నే లేని కేసులో మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించడం అత్యంత దారుణం అన్నారు. ప్రతిపక్ష నేతలపై కుట్రపూరిత రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో బిజెపికి భంగపాటు తప్పదని హెచ్చరించారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని మోడీ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ లకు దేశ ప్రజలు అండగా ఉంటారని బోడ వీరు నాయక్ ఆశ భావం వ్యక్తం చేశారు.

## నేడు నేలకొండపల్లిలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం పై నేడు నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అవగాహన సదస్సు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు, భూ యజమానులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఔదార్యం చాటుకున్న బీరవల్లి బ్రదర్స్

**కల్లూరు, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బీరవల్లి అజయ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త బీరవల్లి శ్రీనివాసరావు,కల్లూరు మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు లు ఇద్దరూ అజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు రూ. 10,000 వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం వారి నివాస గృహమైన యర్రబోయినపల్లి గ్రామంలో అందజేశారు.అందుకు బీరవల్లి బ్రదర్స్ కు గ్రామ ప్రజలుధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి వి ఎల్ నరసింహారావు బీరవల్లి వెంకటనారాయణ వాడపల్లి లాలు కె వెంకటేశ్వర్లు బీరవల్లి సాయినారాయణ బీరవల్లి బాబు తాళ్ల నారాయణ బీరవల్లి ప్రభాకర్ కొండా శ్రీను బీరవల్లి దినాకర్ వేము నారాయణ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భూభారతి పోర్టల్ భూ సమస్యలకు పరిష్కారం

### విలేకరుల సమావేశంలో తహసిల్దార్ కరుణ శ్రీ వెల్లడి



**కూసుమంచి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని తహసిల్దార్ కరుణ శ్రీ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి,5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని ఆమె తెలిపారు. తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని ఆమె అన్నారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూభారతి పోర్టల్ కొనసాగుతుందని ఆమె అన్నారు. ఈనెల 19న రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేగొమ్మలో మా ఇంటి మణిదీపం



**కూసుమంచి, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామం లో మా ఇంటి మణి దీపం, పోషణ శిక్షణ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. చేగొమ్మ గ్రామానికి చెందిన తాటికొండ వినయ్ కుమార్, విందు దంపతులకి ఇద్దరు ఆడ పిల్లలు పుట్టారనే విషయాన్ని తెలుసుకున్న ఐసీడీఎస్, మండల అధికారులు చేగొమ్మ గ్రామానికి చేరుకుని దంపతులను సన్మానము చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలు జన్మించారంటే లక్ష్మీ దేవతలు పుట్టినట్లేనని, సమాజం లో అన్ని రంగాలలో మగవారితో పాటుగా ఎదుగుతున్నారని తెలిపారు. అలాగే ఆడ పిల్లలా సంఖ్య తక్కువ గా ఉండటం వల్ల ప్రతి ఒక్కరూ ఆడ పిల్లలు అని గర్భములో చంపి వేసే ప్రక్రియ జరిగిందని, అలాంటి చర్యలు మహా పాపము అని, అలా ఎవరు చేయొద్దు అని అన్నారు. మన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆడ బిడ్డ పుడితే ఇంటికి వెళ్ళి సన్మానం చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమములో సీడీపీఓ కవిత, స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, అంగన్వాడీ సూపర్వైజర్లు ,ఏఎన్ఎం శ్రీలత, చేగొమ్మ గ్రామ సెక్రెటరీ. వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలు ,గ్రామస్తులు బాలింతలు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేశారు. అలాగే సర్టిఫికెట్ అందజేశారు.

## మానవత్వం చాటుకున్న జర్నలిస్టులు, యువకులు



**కూసుమంచి, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల సమీపంలో రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాద ఘటనలో ఇద్దరు గాయపడగా సంఘటన విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, మెడవరపు రాంబ్రహ్మం, స్థానిక యువకులు మహ్మద్ రఫీ, పోచారం రాంరెడ్డి, ఇందూర్తి వెంకట్ రెడ్డి, యువకులు అక్కడికి వెళ్లి క్షతగాత్రులను స్థానిక వజ్రా ఆసుపత్రికి తరలించారు. 108 వాహనం కోసం ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మోటార్ సైకిళ్ళు, ఆటోల్లో క్షతగాత్రులను స్థానిక వజ్రా ఆసుపత్రికి తరలించగా, శ్రీనివాసరెడ్డి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అలాగే జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మైనర్ బాలుడ్ని వజ్రా ఆసుపత్రిలో ఉంచి చికిత్స అందించారు. కూసుమంచి జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, మేడవరపు రాంబ్రహ్మం మైనర్ బాలుడి వద్ద ఉండి వైద్యసేవలను అందించారు. అనంతరం తల్లి, బంధువులకు సమాచారం అందించారు.

## లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఏడిఈ కోక్యా నాయక్

**కూసుమంచి, మార్చి 16, (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని కాకతీయ నగర్ లో లో విద్యుత్ సమస్య ఉందని పలువురు సమస్యను విద్యుత్ శాఖ ఏడీఈ కోక్యానాయక్ దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి ఏఈ, అశోక్, లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య,జేఎల్ఎం బాలాజీ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకొని పాత ట్రాన్స్ఫార్మర్ ను తొల గించి కొత్తగా 100 %ఎజ% ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. వోల్టేజ్ సమస్యను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించారు. విద్యుత్ శాఖ అధికా రులు ఈ సమస్యను పరిష్కరించడానికి వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా ప్రజ లకు మెరుగైన విద్యుత్ సరఫరా లభించేలా చేశారు. ఎట్టకేలకు బుధవారం లో వోల్టేజ్ సమస్య పరిష్కారమైంది. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఏడిఈ, ఏఈ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాకతీయ నగర్ ప్రజలు ఏఈ అశోక్,ఏడిఈ కోక్యా నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య,జేఎల్ఎం బాలాజీ కు మరియు సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఆ కాకతీయ నగర్ ప్రాంతవాసులు ఆనంద వ్యక్తం చేశారు.



# భూ భారతి కొత్త ఆర్.ఓ. ఆర్. చట్టం పై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలి

### ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ

### రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహనలి

### భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడివో, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమస్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాలన్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020 లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కో మాడ్యూల్ లో 2 నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించాలన్నారు. కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూముల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది

(మొదటి పేజీ తరువాయి..)

ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు. ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్ఫూర్తి, తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శానిటేషన్ ఇంజనీరింగ్ విజిట్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య 49 వ డివిజన్ లో పర్యటించి అక్కడ ఇంజనీరింగ్ అధికారులు మరియు సానిటరీ సూపర్వైజర్ తో కలిసి డివిజన్లో ఎక్కడెక్కడ నీరు ఆగుతుంది అనేది పరిశీలించారు రామాలయం కి వెళ్లే దారిలో కలవట్ చిన్నగా ఉండి మీరు స్ట్రక్ అయి వర్షం వచ్చినప్పుడు నీళ్లు రోడ్డు మీదకి వస్తున్నాయని దృష్టికి తీసుకురాగా ఆ రోడ్డు హైట్ పెంచేలా మరియు అక్కడ కలవర్ట్ నిర్మాణం చేపట్టేలా ఎస్టిమేషన్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అంతే ఆ డివిజన్లో శానిటేషన్ ఎలా చేస్తున్నారు కాలువలు తీస్తున్నారా లేదా అనేది పరిశీలించి ట్రాక్టర్లు మరియు ఆటో ప్రతిరోజు వస్తున్నాయా లేదా అనేది అక్కడ వారిని అడిగి తెలుసుకున్నారు. 19వ డివిజన్లో పర్యటించి అక్కడ రోడ్డు మీదికి నీళ్లు వస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి ఆ ప్రదేశం కి ఎక్కడెక్కడ నుంచి నీరు వస్తుంది అనేది చూసి కాలువ నిర్మాణం లేదా కల్వర్టు నిర్మాణం చేపట్టాలా అనేది ప్లాను సిద్ధం చేసి చూపించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.



## ఘనంగా ఏ.ఎం.సి డైరెక్టర్ వినుకొండ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, ఏప్రియల్ 16 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అత్యంత సన్నిహితుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వినుకొండ కృష్ణ జన్మదిన వేడుకలను క్యాంపు కార్యాలయంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టా కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,కమల్ పాషా,రఫీ, విజయ సారథి రెడ్డి, యూనిస్, కొప్పుల నరేందర్ రెడ్డి, రామారావు కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్లజోళ్లను అందజేసిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక వేసవి ప్రారంభం కావడంతో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎదుర్కొనే అవస్థలను కొంత వరకు తగ్గించడానికి పోలీస్ ఉన్నతాధికారులు పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బందికి చలువ కళ్లజోళ్లను బుధవారం పంపిణీ చేశారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని ఉద్దేశ్యంతో నగరంలోని బిలీఫ్ హాస్పిటల్ సౌజన్యంతో అందజేసిన చలువ కళ్లజోళ్లను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, మేడంపూడి రామజ్యోతి, (బిలీఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ...ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి కంటికి ఎలాంటి ప్రమాదం కలగకుండా అందజేసిన చలువ అద్దాలను ప్రతీ ఒక్కరు చక్కగ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై వెంకన్న, సాగర్, రాము పాల్గొన్నారు.